శుక్రవారం 27-09-2024

# ముందడుగు

సంపుటి: 1, సంచిక: 468 పేజీలు: 4 | ₹6

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

EPAPER.MUNDADUGU.COM

దినపత్రిక

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616

email: mundadugu111@gmail.com

## దేశీయ కంప్యూటర్లను ఆవిష్కరించిన మోడీ

### పరమ్ రుద్ర సూపర్‌గా నామకరణం..

### ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభం



ముందడుగు జాతీయం:

భారతదేశంలో అభివృద్ధి చేసిన దేశీయ మూడు సూపర్ కంప్యూటర్లను ప్రధాని నరేంద్ర మోడీ గురువారం ఆవిష్కరించారు. శాస్త్రీయ పరిశోధనల కోసం రూ. 130 కోట్లతో పుణె, ఢిల్లీ, కోల్‌కతాలో ఏర్పాటు చేసిన 'పరమ్ రుద్ర' సూపర్ కంప్యూటర్లను నుంచి ఆయన ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. వాతావరణ పరిశోధనల కోసం రూ. 850 కోట్లతో రూపొందించిన హైపెర్ఫామెన్స్ కంప్యూటింగ్ సిస్టమ్‌ను సైతం ప్రధాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజును శాస్త్ర, సాంకేతిక రంగంలో చాలా గొప్ప విజయాలు సాధించిన రోజుగా పేర్కొన్నారు. సాంకేతిక విప్లవ యుగంలో కంప్యూటింగ్ సామర్థ్యం జాతీయ సామర్థ్యానికి ప్రత్యామ్నాయంగా మారిందన్నారు. సాంకేతిక, కంప్యూటింగ్ సామర్థ్యంపై ఆధారపడని రంగమంటూ ఏదీ లేదని తెలిపారు. ఈ సాంకేతిక విప్లవంలో మన వాటా బిట్స్, బైట్స్‌లో కాదు.. టెరా బైట్లు, పెటా బైట్లలో ఉండాలన్నారు. భారతదేశం సైన్స్, టెక్నాలజీ, పరిశోధనలకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సొంతంగా సెమీకండక్టర్ ఎకో సిస్టమ్‌ను నిర్మించడంతో పాటు ప్రపంచంలోని సరఫరా గొలుసులో కీలకంగా ఉన్నట్లు పేర్కొన్నారు. సైన్స్ ప్రాముఖ్యత కేవలం ఆవిష్కరణలు, అభివృద్ధి వరకే పరిమితం కారాదన్న ప్రధాని.. దేశంలో ఆఖరి పౌరుడి ఆకాంక్షలను సైతం నెరవేర్చేలా ఉండాలన్నారు.

## విభజించి పాలిస్తున్న మోడీ

- హరియాణాలో బిజెపి కుప్పకూలడం ఖాయం
- హరియాణాలో కనీసం ఉపాధి దొరకడం లేదు
- లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ




ముందడుగు జాతీయం:

ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలను విభజించి పాలిస్తున్నారనీ, ఒకరిని చూసి మరొకరు అసహ్యించుకునేలా తయారు చేశారని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ మండిపడ్డారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన చండీగఢ్‌లో పర్యటించారు. హరియాణాలో బిజెపి కుప్పకూలడం ఖాయమని, తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. " కాంగ్రెస్ తుపాను రాబోతోంది. అందులో భాజపా కొట్టుకుపోవడం పక్కా. రాష్ట్రాన్ని ఆ పార్టీ సర్వనాశనం చేసింది. అందుకు ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారు. ఇటీవల అమెరికా వెళ్లినప్పుడు అక్కడ ఉంటున్న హరియాణా వాసులను కలిశాను. డల్లాస్, టెక్సాస్‌లో ఒక్కో గదిలో 15 నుంచి 20 మంది ఉన్నారు. మిగతా 2లో



ఫార్మాసిటీ రద్దు వెనుక కోట్ల భూ కుంభకోణం

మిగతా 2లో




భారతీయులకు వర్క్, హాలీడే వీసాలు

మిగతా 2లో



రాష్ట్రంలో సీబీఐకి అనుమతి లేదు

మిగతా 3లో



డబుల్ డెక్కర్ రైళ్లలో భారీగా మార్పులు

మిగతా 4లో

## నాణ్యత, నిబద్ధత విషయంలో రాజీపడొద్దు

- నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

02

## ఫార్మాసిటీ రద్దు వెనుక కోట్ల భూ కుంభకోణం

- ప్రభుత్వం కోర్టులను తప్పుదోవ పట్టిస్తోంది
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

02

ముందడుగు
శుక్రవారం, 27-09-2024, హైదరాబాద్

# విభజించి పాలిస్తున్న మోడీ



(మొదటిపేజీ తరువాయి)

ఇక్కడికెలా వచ్చారని అడిగితే.. హరియాణాలో కనీసం ఉపాధి దొరకడం లేదు. ఎలాగైన బతుకుసాగించాలన్న ఉద్దేశంతో ప్రమాదకర స్థితిలో కజకిస్థాన్, తుర్కియే, దక్షిణ అమెరికా దేశాలు దాటి వచ్చి ఇక్కడ జీవనం సాగిస్తున్నామని చెప్పారు. కొందరు తమ వ్యవసాయ భూమిని విక్రయించి, ఆ డబ్బులతో అమెరికా వెళ్లినట్లు చెప్పారు. ఇక్కడే ఉపాధి అవకాశాలు ఉంటే యువతకు ఇలాంటి గతి పట్టేదా? ప్రజల తలరాతలు మారాంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి" అని రాహుల్ గాంధీ అన్నారు.

# నాణ్యత, నిబద్ధత విషయంలో రాజీపడొద్దు



ముందడుగు హైదరాబాద్:

నాణ్యత, నిబద్ధత విషయంలో ఎప్పుడూ రాజీపడొద్దని, నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అధికారులు జీవితంలో ఎలాంటి తప్పు చేయకూడదో దానికి ఉదాహరణ కాళేశ్వరం ప్రాజెక్టు అని అన్నారు. తెలంగాణ నీటి పారుదల శాఖలో కొత్తగా ఎంపికైన 700 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు సీఎం చేతుల మీదగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో ఉన్న జలసౌధలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.

ప్రాజెక్టులు నాణ్యతగా లేకుంటే.. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావు. దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు లక్షల ఎకరాలకు నీళ్లు, విద్యుత్ ఇస్తున్నాయి. కానీ, ఐదేళ్ల క్రితం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అప్పుడే కూలిపోయింది. నిర్మాణం పూర్తి కాకముందే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎలా అధ్యయనం చేయాలి. ఈ ప్రాజెక్టును గత పాలకులు ప్రపంచ అద్భుతంగా వర్ణించారు. కాళేశ్వరం విషయంలో ఎవరిని బాధ్యులుగా చేయాలి? క్షేత్రస్థాయిలో ఇంజినీర్లు సమర్థంగా పనిచేసి ఉంటే.. ఈ పరిస్థితి వచ్చేది కాదు. నిర్మాణ సామగ్రి నాణ్యతగా లేదని ఇంజినీర్లు వెనక్కి పంపి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. ఒక దేశం గొప్పతనాన్ని చెప్పేది ఆ దేశంలోని నిర్మాణాలు, కట్టడాలే" అని సీఎం అన్నారు.

# ఫార్మాసిటీ రద్దు వెనుక కోట్ల భూ కుంభకోణం

- ప్రభుత్వం కోర్టులను తప్పుదోవ పట్టిస్తోంది
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్




ముందడుగు తెలంగాణ:

ఫార్మాసిటీ రద్దు వెనుక రూ.వేల కోట్ల భూ కుంభకోణం ఉందని, ఫోర్త్ సిటీ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి ఆయన సోదరులకు రూ.వేల కోట్లు లబ్ధి చేసే కుట్ర జరుగుతోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఫార్మాసిటీ కొనసాగుతుందంటూ ప్రభుత్వం హైకోర్టుకు నివేదిక ఇచ్చిందని, రద్దు చేస్తున్నట్లు సీఎం సహా మంత్రులందరూ చాలా సందర్భాల్లో ప్రకటించారని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వం కోర్టులను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు.

"ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఫోర్త్ సిటీ అంటోన్న ప్రభుత్వం.. వాటి కోసం ఒక్క ఎకరం భూమినైనా సేకరించిందా? ఒక్క ఎకరం సేకరించకుండా ఫార్మాసిటీ భూములను ఇతర అవసరాలకు ఎలా మళ్లిస్తారు? ఫార్మాసిటీ వెనుక రూ.వేల కోట్ల భూకుంభకోణం ఉంది. అన్ని వివరాలను త్వరలోనే బయటపెడతాం. 14వేల ఎకరాల్లో.. రూ.64వేల కోట్ల పెట్టుబడులతో ఫార్మాసిటీని ప్రతిపాదించాం. అందుకోసం నిబంధనల ప్రకారం భూసేకరణ చేపట్టాం. ఆ భూముల్ని ఇతర అవసరాలకు మళ్లించే అవకాశం లేదు. ఫార్మాసిటీ ఉంటే 14వేల ఎకరాల్లో ఏర్పాటు చేయాలి. లేదంటే రైతులకు భూముల్ని తిరిగి ఇచ్చేయాలి"అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# భారతీయులకు వర్క్, హాలీడే వీసాలు

## ఆస్ట్రేలియా మరో నిర్ణయం




ముందడుగు జాతీయం:

భారతీయులకు ఏటా 1000 వర్క్, హాలీడే వీసాలను అందించేందుకు ఆస్ట్రేలియా మరో నిర్ణయం తీసుకుంది. ఆర్థిక, వాణిజ్య సహకారంలో భాగంగా ఇరు దేశాలు చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ వీసాలను జారీ చేయనుంది. ఈ ప్రక్రియ అక్టోబర్ 1 నుంచి మొదలుకానుంది. ఇరుదేశాల మధ్య కుదుర్చుకున్న ఈసీటీఏ ఒప్పందం డిసెంబర్ 2022 నుంచి అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. "భారత్‌ఆస్ట్రేలియా ఆర్థిక సహకారం, వాణిజ్య ఒప్పందంలో కీలకమైన వర్క్, హాలీడే వీసా కార్యక్రమం అక్టోబర్ 1, 2024 నుంచి ప్రారంభం కానుందని చెప్పడం సంతోషంగా ఉంది. ఇరుదేశాల మధ్య రాకపోకలు, ప్రజల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అయ్యేందుకు దోహదం చేస్తుంది' అని కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 23 నుంచి 26 వరకు ఆస్ట్రేలియాలో పర్యటించిన ఆయన ఈ వివరాలను వెల్లడించారు. ఈసీటీఏ ఒప్పందం ప్రకారం.. ఆస్ట్రేలియాలో ఉపాధి, చదువు, పర్యటన కోసం 12 నెలలపాటు ఉండేందుకు వీలుగా ఈ వీసా జారీ చేస్తారు. 18 నుంచి 30 ఏళ్ల భారతీయ యువత దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. ఆస్ట్రేలియా వివిధ ప్రాంతాల్లో స్థానిక నిబంధనలకు లోబడి తాత్కాలికంగా నివాసం ఉండేందుకుగాను ఏటా 1000 వీసాలు జారీ చేస్తుంది.

# పోటీ పరీక్షల కోసం నిరుద్యోగులకు అవగాహన

## హుసేని ఆలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహణ



ముందడుగు హైదరాబాద్:

పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థి, విద్యార్థినిలు వారు కోరుకునే పోటీ పరీక్షలో అర్హత సాధించడానికి పరీక్షల ప్రిపరేషన్ వ్యూహం, సిలబస్, ముఖ్యమైన అంశాలు మరియు మూల్యాంకనంతో పాటు దేశంలో నిర్వహించబడే పోటీ పరీక్షల శ్రీధర్ కాలేజీ ఫర్ కాంపీటీటివ్ వారు వివిధ కళాశాలలో విద్యార్థులకు అవగాహన నిర్వహిస్తున్నారు. తయారీ కోసం పుస్తకాల జాబితా ముందుకు సాగడానికి మరియు పరీక్షను విజయవంతంగా ఛేదించడానికి ప్రిపరేషన్ మరియు చిట్కాల గురించి సరైన విధానం గురించి మరింత తెలుసుకోవడానికి పిల్లలకు అవగాహన కలిపించటం కోసం శ్రీధర్ కాలేజ్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వారు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, హుస్సేన్ ఆలం, డిపార్ట్మెంట్ అఫ్ కామర్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ కాలేజీ ఫర్ కాంపీటీటివ్ వీరాస్వామి మాట్లాడుతూ పరీక్షల ప్రిపరేషన్ వ్యూహం, సిలబస్, ముఖ్యమైన అంశాల గురించి అవగహన కలిపించారు, ఈ కార్యక్రమంలో, కళాశాల ప్రిన్సిపాల్, అప్పయ చిన్నమ్మ, డిపార్ట్మెంట్ అఫ్ కామర్స్ హెచ్ఓడి డా.పి మంజుల, డా. ప్రసన్న డా. అనిత మెంగా, అరుణ తదితరులు పాల్గొన్నారు

ముందడుగు
శుక్రవారం, 27-09-2024, హైదరాబాద్

# రాష్ట్రంలో సీబీఐకి అనుమతి లేదు

## కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం



**ముందడుగు కర్ణాటక:**

రాష్ట్రంలో కేసులు విచారించేందుకు కర్ణాటక ప్రభుత్వం సీబీఐకు అనుమతి ఉపసంహరించుకుంది. ఈ కుంభకోణంలో వాస్తవాలు వెలుగుతీసేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థతో దర్యాప్తు చేయించాలని డిమాండ్లు వస్తోన్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. ముడా (మైసూరు నగరాభివృద్ధి సంస్థ)స్కామ్ కర్ణాటక రాజకీయాల్లో కలకలం సృష్టిస్తోంది. ఈ తరుణంలో సిద్ధరామయ్య ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

"రాష్ట్రంలో సీబీఐ విచారణకు అనుమతిని ఉపసంహరించుకుంటున్నాం. ఆ దర్యాప్తు సంస్థను దుర్వినియోగం చేస్తారని ఆందోళన చెందుతున్నాం. వారిది పక్షపాత వైఖరి. ముడా స్కామ్‌తో దీనికి ఎలాంటి సంబంధం లేదు. మేం సీబీఐకి రెఫర్ చేసిన అన్ని కేసుల్లో ఛార్జిషీట్లు దాఖలు చేయలేదు. ఎన్నో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మేం రెఫర్ చేసిన కేసుల్ని వారు తిరస్కరించిన సందర్భాలు అనేకం. వారు(సీబీఐని ఉద్దేశించి) తప్పుడు మార్గంలో పడకుండా నియంత్రించడానికే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని కర్ణాటక న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ మీడియాతో మాట్లాడారు. అలాగే తన అనుమతి లేకుండా గవర్నర్ అడిగిన ఎలాంటి సమాచారం అందించకూడదని రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి కర్ణాటక కేబినెట్ ఆదేశాలు ఇచ్చింది.

# 75, 80 ఏళ్ల వయస్సులో మీకు విడాకులు కావాలా

## ఆశ్చర్యం వ్యక్తం చేసిన హైకోర్టు జడ్జి

**ముందడుగు అలహాబాద్:**

**75, 80** ఏళ్ల వయస్సులో ఓ వృద్ధ జంట జీవితం చివరి దశలో విడాకులు కావాలంటూ కోర్టుకెక్కింది. అంతేకాకుండా తన భర్త నుంచి భరణం ఇప్పించాలంటూ ఆ వృద్ధురాలు ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించగా.. ఆమెకు అనుకూలంగా తీర్పు వచ్చింది. ఆ తీర్పును.. వృద్ధుడు హైకోర్టులో సవాల్ చేయడంతో కోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది.






ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్‌కు చెందిన మునేష్ కుమార్ గుప్తా.. తన భార్య దాఖలు చేసిన విడాకులు, మనోవర్తి పిటిషన్‌పై ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ అలహాబాద్ హైకోర్టుకు ఎక్కాడు. అయితే వారి వయసు 75 నుంచి 80 ఏళ్ల మధ్యలో ఉండటం గమనార్హం. మొదట ఫ్యామిలో కోర్టుకు వెళ్లగా.. మునేష్ కుమార్ గుప్తా భార్యకు మద్దతుగా తీర్పు వెలువడింది. దీంతో అది నచ్చని మునేష్ కుమార్ గుప్తా.. ఫ్యామిలీ కోర్టు తీర్పును అలహాబాద్ హైకోర్టులో సవాల్ చేశాడు.

ఈ సందర్భంగా మునేష్ కుమార్ గుప్తా దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపిన అలహాబాద్ హైకోర్టు.. సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి కేసులు చూస్తుంటే కలియుగం వచ్చేసినట్లే కనిపిస్తోంది అంటూ జడ్జి జస్టిస్ సౌరభ్ శ్యామ్ షంషేరీ పేర్కొన్నారు. మొదట ఈ కేసు గురించి విని జడ్జి ఆశ్చర్యపోగా.. ఈ వయసులో ఇదేం గొడవ అంటూ షాక్ అయ్యారు. ఈ క్రమంలోనే విచారణను వాయిదా వేస్తున్నట్లు జడ్జి తెలిపారు. తదుపరి విచారణలోగా ఇద్దరు వృద్ధులు ఏదైనా మాట్లాడుకుని ఒప్పందం కుదుర్చుకునేందుకు ఒక అవకాశం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఝార్ఖండ్‌లో జేఎంఎం కూటమి ఇంటికే

## గొప్ప వీరుడిలా నటిస్తున్న సీఎం హేమంత్.. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

**ముందడుగు ఝార్ఖండ్:**



ఝార్ఖండ్‌లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఇంటికిపోవడం ఖాయమని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. **2027** నాటికి అమెరికా, చైనా తర్వాత భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ప్రపంచ ఆర్థికరంగ నిపుణులు అంచనా వేస్తున్నారని తెలిపారు. ధన్‌బాద్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. అవినీతి ఆరోపణలపై జైలుకెళ్లిన ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ గొప్ప వీరుడిలా నటిస్తున్నారని విమర్శించారు. అవినీతిపరుడైన సీఎం రాష్ట్రాన్ని అభివృద్ధివైపు నడిపించలేరని రాజ్‌నాథ్ అన్నారు. ఝార్ఖండ్‌లో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి చేసేందుకు భాజపాకు వరుసగా రెండు అవకాశాలు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "మేం అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో అందరికీ ఇళ్లు నిర్మిస్తాం. జేఎంఎం, ఆర్‌జేడీ, కాంగ్రెస్‌లు ఝార్ఖండ్ అభివృద్ధికి ఆటంకంగా ఉన్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వల్ల విదేశాల్లో భారతదేశం పరువు దిగజారింది" అని రాజ్‌నాథ్ మండిపడ్డారు. ఝార్ఖండ్ అసెంబ్లీకి వచ్చే ఏడాది జనవరి 5 వరకు గడువు ఉంది. దీంతో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ కసరత్తు చేస్తోంది.

### కారు టెస్ట్ డ్రైవ్ అంటూ

# కారుతో పారిపోయారు

## గ్రేటర్ నోయిడాలో జరిగిన ఘటన

**ముందడుగు ఉత్తరప్రదేశ్:**



సాధారణంగా ఎవరైనా సెకెండ్ హ్యాండ్ వాహనాలు కొనుగోలు చేసేందుకు వెళ్లినప్పుడు.. వాహన యజమాని టెస్ట్ డ్రైవ్ చేసేందుకు అవకాశమిస్తారు. కొనుగోలుదారుడి వివరాలేమీ తెలుసుకోకుండా ఓ యజమాని కారును టెస్ట్ డ్రైవ్‌కు ఇవ్వడం పొరపాటైంది. అదే అదనుగా భావించిన ఇద్దరు వ్యక్తులు కారుతో ఉడాయించారు. ఈ ఘటన గ్రేటర్ నోయిడాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. గ్రేటర్ నోయిడాలో సెకెండ్ హ్యాండ్ కార్ల షోరూమ్‌కు గురువారం ఇద్దరు వ్యక్తులు వచ్చి, తమకు ఎస్‌యూవీ కారు కావాలని అడిగారు. తమ సిబ్బంది ఒకరిని వెంట తీసుకెళ్లమని చెప్పి.. టెస్ట్ డ్రైవ్‌కి ఇచ్చారు. కొద్ది దూరం వెళ్లాక ఆ ఉద్యోగిని కారు నుంచి కిందకి తోసేసి.. ఆ ఇద్దరు వ్యక్తులు కారుతో ఉడాయించారు. సమాచారం అందుకున్న యజమానులు పార్క్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు, ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. అంతేకాకుండా కారు యజమానులు, కొనుగోలు చేసేందుకు వచ్చిన వారి మధ్య ఏమైనా విభేదాలున్నాయా? అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు.

ముందడుగు
శుక్రవారం,
27-09-2024,
హైదరాబాద్



## చిన్నారిని చంపాలనుకున్న కన్న తండ్రి

# మృత్యువు నుంచి కాపాడిన పెద్దనాన్న

### కన్నీరు పెట్టించే చిన్నారి మృత్యువు పోరాటం

ముందడుగు తెలంగాణ:

కన్నబిడ్డను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన తండ్రి.. విచక్షణ కోల్పోయి తన కన్నకూతురినే చంపేయాలనుకున్నాడు. పెద్దనాన్నే దగ్గరుండి మృత్యువుపై ఆ చిన్నారిని గెలిపించాడు. రెండేళ్ల వయసు నుంచే మృత్యువుపై పోరాటం చేసి గెలిచిన ఆ చిన్నారి హార్ట్ టచింగ్ స్టోరీ తెలిస్తే గుండెలు బరువెక్కక మానవు. నల్గొండ జిల్లా నాంపల్లి మండలం రాందాస్ తండాకు చెందిన మెఘావత్ మధు.. నాలుగేళ్ల కిందట భార్యపై అనుమానంతో క్రూరమైన నిర్ణయం తీసుకున్నాడు. భార్యను చంపేసి.. తానూ ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. అయితే.. ఆ దంపతులకు అప్పటికే రెండేళ్ల కూతురు ఇందుమతి ఉండగా.. విచక్షణ కోల్పోయిన మధు.. తన కుమార్తెపై కూడా చంపేసేందుకు దాడి చేశాడు.

అయితే.. ఆ దాడిలో తీవ్రంగా గాయపడిన ఇందుమతి.. కొనఊపిరితో మృత్యువు నుంచి బయటపడింది. అప్పటి నుంచి.. ఇందుమతి సంరక్షణ బాధ్యతలను తన పెదనాన్నే తీసుకుని.. కంటికి రెప్పలా కాపాడుతూ వస్తున్నాడు. అయితే.. విధి ఎంత కఠినమైనదన్నది.. కొన్ని కొన్ని సంఘటనలు గుర్తు చేస్తుంటాయి. అలాంటి కోవకే చెందుతుంది.. ఇందుమతికి వచ్చిన ఆపద కూడా. అటు.. నాలుగేళ్ల క్రితం తండ్రి దాడిలో చావు అంచులవరకు వెళ్లి బయటపడిన ఆ చిన్నారికి.. గుండెలో రెండు రంధ్రాలు బయటపడ్డాయి.

20 రోజుల క్రితం ఇందుమతికి తీవ్రంగా జ్వరం రావడంతో.. ఆస్పత్రికి తీసుకెళ్లారు. అన్ని పరీక్షలు నిర్వహించిన వైద్యులు.. ఆ చిన్నారి గుండెలో రెండు రంధ్రాలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో.. ఇందుమతి పెదనాన్న నేరుగా నిమ్స్ ఆస్పత్రికి వెళ్లి.. అక్కడి వైద్యులతో మాట్లాడారు. ఆ చిన్నారి పరిస్థితిని గమనించిన వైద్యులు.. ఆమెకు విజయవంతంగా ఆపరేషన్ చేశారు. ఇందుమతికి బుధవారం (సెప్టెంబర్ 25న) రోజున గుండె చికిత్స సక్సెస్ అయినట్టుగా కార్డియోథొరాసిక్ డిపార్ట్ మెంట్ హెడ్ అమరేశ్వరరావు తెలిపారు. దీంతో.. తండ్రి చంపేయ్యాలనుకున్న ఆ చిన్నారిని.. పెద్దనాన్న బతికించినట్టయింది. అయితే.. ఇందుమతికి గుండె చికిత్సను నిమ్స్ వైద్యులు పూర్తి ఉచితంగా నిర్వహించినట్టు సమాచారం.

# డబుల్ డెక్కర్ రైళ్లలో భారీగా మార్పులు

## కొత్త డిజైన్ రూపొందించిన కేంద్ర రైల్వే శాఖ

### ఒక్కో కోచ్ తయారీకి రూ.2.70 కోట్లకు పైగా ఖర్చు

ముందడుగు జాతీయం:

భారతీయ రైల్వేశాఖ తన ప్రయాణికులకు సౌర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణాన్ని అందించేందుకు ప్రయత్నిస్తున్నది. ఇందులో భాగంగా ఇప్పటికే పలు కొత్త రైళ్లను ప్రవేశపెట్టింది. తాజాగా డబుల్ డెక్కర్ రైళ్లలోనే భారీగా మార్పులు తీసుకురాబోతున్నది. త్వరలోనే ఈ రైళ్లను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నది. ప్రస్తుతం డబుల్ డెక్కర్ రైళ్లలో కేవలం ప్రయాణికులు మాత్రమే వెళ్లేందుకు అవకాశం ఉన్నది. ఇకపై ప్రయాణికులు వస్తువులతో సహా ప్రయాణించేందుకు వీలు కల్పిస్తున్నది. ఈ రైళ్లను టూ ఇన్ వన్ రైళ్లుగా పిలుస్తుంటారు. వాస్తవానికి, భారత్‌లో డబుల్ డెక్కర్ రైళ్లు నడుస్తున్నా.. వీటి సంఖ్య చాలా తక్కువగా ఉన్నది. వీటిలో ప్రస్తుతం ప్రయాణికులు మాత్రమే ప్రయాణిస్తున్నారు. సరుకు రవాణాకు అవకాశం లేదు. అయితే, వీటిని రైల్వే అప్‌డేట్ చేస్తున్నది. ప్రస్తుతం రెండు రైళ్లను తయారు చేయిస్తున్నది. ఈ రైళ్లలో 20 కోచ్‌లు ఉంటాయి. ఈ కొత్త డబుల్ డెక్కర్ రైల్‌ని కపుర్తలాలోని కోచ్ ఫ్యాక్టరీలో తయారు చేస్తున్నారు.

బెల్లీ ఫ్రైట్ కాన్సెప్ట్‌తో నడిచే ఈ రైళ్ల కోచ్‌ల ట్రయల్‌ని త్వరలో పూర్తి చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రైలు ఎగువ కోచ్‌లో 46 ప్రయాణికులు కూర్చునేలా సీటింగ్ ఏర్పాటు చేస్తారు. దిగువ కోచ్ భాగంలో ఆరు టన్నుల వరకు వస్తువులను రవాణా చేసేలా ఏర్పాటు చేస్తారు. అయితే, మూడు రైళ్ల డిజైన్లను రైల్వేబోర్డుకి దృష్టికి తీసుకెళ్లగా.. ఇందులో ఓ డిజైన్ ఆమోదం పొందింది. ఒక్కో కోచ్ తయారీకి రూ.2.70కోట్ల నుంచి రూ.3కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా. రైల్ కోచ్ ఫ్యాక్టరీలో మొదటి కార్గో లైనర్ రైలుని నిర్మిస్తున్నారు. ఈ డిజైన్ చాలా ప్రత్యేకంగా ఉంటుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ రైలు పూర్తిగా ఎయిర్ కండిషన్ ఉంటుందని.. అన్ని రకాల వస్తువులను రవాణా చేసేలా రూపొందించినట్లు పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సమయంలో ప్రయాణికులతో పాటు సరుకు రవాణా చేసేలా రైళ్లు ఉండాలని రైల్వే భావించింది. ప్రస్తుతం కాన్సెప్ట్ రైళ్లు అందుబాటులో లేవు. త్వరలోనే ఈ తరహా రైళ్లను భారతీయ రైల్వేశాఖ ప్రవేశపెట్టబోతున్నది.



# 10 మందిని చంపిన కిల్లర్ తోడేలు

## అటవీ శాఖ డ్రోన్ కెమెరాకు చిక్కింది

ముందడుగు ఉత్తరప్రదేశ్:

ఉత్తరప్రదేశ్ బహ్రైచ్ జిల్లాలో కిల్లర్ తోడేళ్ల భయం కొనసాగుతోంది. మహసీలోని ఘఘ్రా బేసిన్‌తో సహా వివిధ 55 గ్రామాలలో సుమారు రెండున్నర నెలలుగా తోడేళ్లు భీభత్సం సృష్టిస్తున్నాయి. అటవీ శాఖ డ్రోన్ కెమెరాలో బంధించిన ఆరు తోడేళ్లలో ఐదు అధికారులు పట్టుకోగా.. ఒక తోడేలు మాత్రం అటవీశాఖకు సవాలుగా మారింది. సెప్టెంబరు 16న కోలెల గ్రామంలో మేకను వేటాడిన తోడేలు.. ఆ తర్వాత ఆచూకీ లభించలేదు. 10 రోజుల పాటు సైలెంట్ మోడ్‌లో ఉండి 10 మందిని చంపిన హంతక తోడేలు బుధవారం సాయంత్రం అటవీ శాఖ డ్రోన్ కెమెరాకు చిక్కింది. మహాసి ప్రాంతంలో నెత్తుటి ఆటలు ఆడుతున్న ఐదు క్రూరమైన తోడేళ్లను సీసయ్య చూడామణి గ్రామంలో అటవీశాఖ అధికారులు పట్టుకున్నారు. ఆరవ తోడేలు కోసం ఆ శాఖ బృందాలు సీసయ్య మరియు ఘఘ్రా బేసిన్‌తో సహా అనేక సమీప గ్రామాలలో వెతుకుతున్నారు. సెప్టెంబర్ 16న కోలెలకు చెందిన రామ్ కిషన్ మేకను ఎత్తుకెళ్లి ఎమ్మెల్యే సురేశ్వర్ సింగ్ ఇంటి ముందు ఉన్న చెరుకు తోటలోకి వెళ్లిపోయిందని డీఎఫ్‌వో అజిత్ ప్రతాప్ సింగ్ తెలిపారు.



ముందడుగు
శుక్రవారం, 27-09-2024, హైదరాబాద్

# భారతదేశంలో మొట్టమొదటి ఇన్‌టెలిజెంట్ సియూవీ విడుదల

## రాంగ్రూప్ ఆధ్వర్యంలో ప్రారంభించిన బిజూ బాలేంద్రం




**ముందడుగు హైదరాబాద్:**

భారతదేశంలో తొలిసారిగా జెఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్స్ ఇండియా ద్వారా ఒక వినూత్నమైన ఓనర్‌షిప్ ప్రణాళికను పరిచయం చేస్తోంది. రాంగ్రూప్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని గోల్కొండ రిసార్ట్స్ లో జెఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా విండ్సర్‌ను ఎండీ బిజూ బాలేంద్రం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇది ఒక పూర్తి పరిమాణంలో ఉండే ఎలక్ట్రిక్ సియూవిను ఒక మాన్యువల్ ఇంజిన్ ఆధారిత కాంపాక్ట్ ఎస్ యూవీ ధరలో అందిస్తుంది. ఈ సౌకర్యవంతమైన ఓనర్‌షిప్ ప్రోగ్రామ్ ద్వారా, బ్యాటరీ యొక్క ముందస్తు ఖర్చును తొలగించబడింది. కస్టమర్లు దాని వినియోగానికి మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. కస్టమర్లు ప్రతీ కిలోమీటర్ డ్రైవ్ చేసినందుకు గాను ఒక స్వల్ప మొత్తాన్ని చెల్లిస్తారు. ఇది సాంప్రదాయ వాహనాల ఇంధన ఖర్చుతో పోలిస్తే 40% తక్కువగా ఉంటుంది. ఈ మోడల్ ప్రారంభ కొనుగోలు ఖర్చును గణనీయంగా తగ్గిస్తుంది. ప్రతి కిలోమీటర్ కోసం తక్కువ ఖర్చును అందిస్తుంది. ఈ విధంగా ఆర్థికమైన మరియు సౌకర్యవంతమైన ఓనర్‌షిప్ అనుభూతిని అందిస్తుంది.



# స్పిరిట్ విలన్లుగా స్టార్ కపుల్స్?

**ముందడుగు**

ప్రభాస్ ప్రస్తుతం చేస్తున్న సినిమాల్లో రాజాసాబ్, ఫౌజీ చిత్రీకరణ దశలో ఉంటే.. స్క్రిప్ట్ దశలో 'కల్కి' సెకండ్ పార్ట్ ఉంది. ఈ మూడు సినిమాలూ ఒకెత్తు అయితే.. సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్' ఒకెత్తు. ప్రస్తుతం 'స్పిరిట్' ప్రీప్రొడక్షన్ దశలో ఉంది. ప్రభాస్ సినిమాలన్నీ అభిమానులకు సమానమే.. 'స్పిరిట్' కాస్త ఎక్కువ సమానం అన్నట్టుగా ఉంది ప్రజెంట్ సిట్యువేషన్. సందీప్ రెడ్డి స్టైల్ హీరోగా ప్రభాస్‌ని ఎప్పుడెప్పుడు చూస్తామా అని ఆతృతగా ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్. తాజాగా 'స్పిరిట్'కి సంబంధించిన ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ వెలుగుచూసింది. ఇందులో విలన్స్‌గా స్టార్ కపుల్స్ సైఫ్ అలీఖాన్, కరీనా కపూర్‌లను సందీప్‌రెడ్డి ఎంచుకున్నారట. సైఫ్, కరీనా ఇందులో క్రూయల్ వైఫ్ అండ్ హస్బెండ్‌గా కనిపిస్తారట. ఇటీవలే ఈ జంటను కలిసి కథను, కేరక్టర్లను వివరించారట సందీప్. వారికి ఈ పాత్రలు బాగా నచ్చాయని, చేయడానికి ఉత్సాహం చూపించారని బీటౌన్ సమాచారం. ఇక ఇందులో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ పాత్రతో పాటు మరో వైవిధ్యమైన పాత్రలో కూడా ప్రభాస్ కనిపించనున్నారని బాలీవుడ్ సమాచారం. ఇందులో నిజానిజాలు తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

# సుగమ్ రిన్ భుగ్తాన్ యోజనను ప్రారంభించిన ఐడీబీఐ బ్యాంక్

**ముందడుగు హైదరాబాద్:**

ఐడీబీఐ బ్యాంక్ "సుగమ్ రిన్ భుగ్తాన్ యోజన" అనే ప్రత్యేక పథకాన్ని ప్రకటించింది. ఇది మార్చి 31, 2021 వరకు రిటైల్ నికర నిరర్థక ఆస్తులను ఒన్ టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా దాని రికవరీ ప్రయత్నాలను పెంచేందుకు, రుణగ్రహీత ప్రిన్సిపల్ రూ.0.10 కోట్ల కన్నా ఎక్కువ మరియు రూ.10 కోట్ల వరకు (అర్హత ప్రమాణాలకు లోబడి) ఉంటుంది. కష్టాల్లో ఉన్న రుణగ్రహీతలకు పునరుద్ధరించబడిన అవకాశాన్ని అందించేందుకు మరియు చట్టపరమైన చిక్కులను నివారించేందుకు, వారి బకాయిలను తీర్చేందుకు సిద్ధంగా ఉన్న నిబంధనలకు అనుగుణంగా ఈ పథకం సహకారాన్ని అందిస్తుంది. పథకానికి సంబంధించిన సంక్షిప్త సమాచారం https://www.idbibank.in/idbibanksugamrinnbhugtanyojana.aspx లో అందుబాటులో ఉంది.

# జియోబిపి పల్స్ ఈవీఛార్జింగ్ స్టేషన్ ప్రారంభం

**ముందడుగు**

రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ డైరెక్టర్ అనంత్ ముఖేష్ అంబానీ మరియు బిపి సిఈఓ ముర్రే ఆచిన్‌క్లోస్ గురువారం ఆర్ఐఎల్ మరియు బిపి మధ్య ఇంధనాలు మరియు మొబిలిటీ జాయింట్ వెంచర్ అయిన జియో బిపి యొక్క 500వ జియోబిపి పల్స్ ఈవీఛార్జింగ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈవీఛార్జింగ్ స్టేషన్‌ను ప్రారంభించడం వల్ల ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ లోని నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్, జియో వరల్డ్ ప్లాజా మరియు జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అతిథులకు యాక్సెస్ లభిస్తుంది, ఇది 5000వ జియోబిపి పల్స్ ఛార్జింగ్ పాయింట్‌ను ఇన్‌స్టాల్ చేయడం గుర్తుగా ఉంది. భారతదేశంలో.




జియోబిపి దాని ఈవీఛార్జింగ్ స్టేషన్‌ల నెట్‌వర్క్‌ను వేగవంతమైన వేగంతో విస్తరించింది, కేవలం ఒక సంవత్సరంలోనే 1,300 నుండి 5,000 వరకు పెరిగింది. దాని ఈవీఛార్జింగ్ నెట్‌వర్క్‌లో 95% ఫాస్ట్‌చార్జింగ్ స్టేషన్‌లతో కూడినదిపరిశ్రమలో అత్యధికంకంపెనీ దేశంలోనే అత్యంత విశ్వసనీయమైన ఛార్జింగ్ నెట్‌వర్క్‌గా స్థాపనకు సాటిలేని పరిశ్రమప్రధాన సమయమైన 96%తో హైస్పీడ్ ఎలక్ట్రాన్‌లను అందించడానికి సిద్ధంగా ఉంది.